
ఆజాద్ హైదరాబాద్

మట్టి మనుషులే మహావీరులు




రేణికుంటలో చింతలపురి రాంరెడ్డి విగ్రహం

- సాయుధపోరుకు స్ఫూర్తి రేణికుంట

రాజాపేట : నిజాం మూకలను సాహసోపేతంగా ప్రతిఘటించి సాయుధ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచింది.. రాజాపేట మండలంలోని రేణికుంట. నిజాం సైన్యం, దొరల ఆగడాలను అరికట్టేందుకు గ్రామానికి చెందిన చింతలపురి రాంరెడ్డి నడుం బిగించారు. తన నాయకత్వంలో 27 గ్రామ రక్షక దళాలు ఏర్పాటు చేశారు. నిజాం సైనికుల అరాచకాలను అడ్డుకుంటూ వారిని గడగడలాడించారు. 1948 ఫిబ్రవరి 10న రామిరెడ్డి తన ఇంట్లో రక్షక దళాలతో సమావేశమైన విషయాన్ని నిజాం సైన్యం తెలుసుకుని మూకుమ్మడిగా దాడి చేసి అతన్ని మట్టుబెట్టారు. ఇలా నిజాం పాలనలో అణచివేయబడిన రేణికుంట.. ఆ తరువాత దశాబ్దాల కాలం అభివృద్ధికి నోచుకోలేదు.

మారిన రూపురేఖలు

నిజాం పాలనలో అణచివేతకు గురైన రేణికుంట నేడు గ్రామ పంచాయతీగా, ఎంపీటీసీ స్థానంగా ఉంది. గ్రామ జనాభా సుమారు 3వేల మంది ఉన్నారు. అంతర్గత డ్రెయినేజీలు, ప్రతి వీధిలో సీసీ రోడ్లు, వీధి దీపాలు, ఇంటింటికి మిషన్ భగీరథ నీరు, పల్లె ప్రకృతి వనం ఇలా అన్ని విధాలా అభివృద్ధి చెందింది.



రేణికుంట వ్యూ

గెరిల్లా దండుకట్టి.. నిజాంను తరిమికొట్టి..

ఆలేరు : తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించింది ఆలేరు మండలంలోని కొలనుపాక. నిజాం అరాచకాలను భరించలేక గ్రామానికి చెందిన ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి తమ బిడ్డను పురిట్లోనే వదిలి పోరుబాట పట్టారు. కమలాదేవి కొందరు మహిళలను చేరదీసి వారికి శిక్షణ ఇచ్చి గెరిల్లా దళం ఏర్పాటు చేశారు. దొరలు, భూస్వాములు, జాగిర్దార్లు, జమిందార్ల బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. 1946లో గ్రామాన్ని చుట్టుముట్టిన నిజాం సైన్యం రజాకార్లు ఊరిలోకి రాకుండా వడిశేలు, రాళ్లు, కర్రలతో తరిమికొట్టారు. ఆరుట్ల దంపతులతో పాటు బెల్లకొండ మాధవులు, లక్ష్మనర్సింహారెడ్డి, కానుగు యాదగిరి, కోళ్ల కిషన్ రైతులను ఏకం చేసి భూపోరాటాలు చేశారు. దోపిడీ వ్యవస్థను అంతమొందించారు. భూములను పేదలకు పంచారు.

అణచివేత నుంచి అభివృద్ధి వైపు..

ఆలేరు మండలంలోనే కొలనుపాక పెద్ద పంచాయతీ. గ్రామంలో రెండు ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. జనాభా 8,860 మంది ఉన్నారు. ఇక్కడ ప్రసిద్ధిగాంచిన జైన్ మందిరం, సోమేశ్వరాలయం, కోటి లింగేశ్వరాలయం ఉన్నాయి. నిజాం పాలనలో నిరాధరణకు గురైన ఈ ఆలయాలు.. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకున్నాయి.వ్యాపార, వ్యవసాయపరంగా గ్రామం అభివృద్ధి చెందింది. సీసీ రోడ్లు, ఆరోగ్య ఉప కేంద్రం, హోమియోపతి ఆస్పత్రి, నాలుగు ప్రభుత్వ పాఠశాలలు, గ్రంథాలయం ఇలా మరెన్నో సౌకర్యాలు సమకూరాయి.



కొలనుపాక వ్యూ

మొదటి ప్రాణత్యాగం సైదాపురం వాసులదే

యాదగిరిగుట్ట : నిజాంతో జరిగిన పోరాటంలో తొలి మరణాలు యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామానికి చెందిన వ్యక్తులవేనని చరిత్ర చెబుతోంది. నిజాంకు వ్యతిరేకంగా రాపోలు కొండల్‌రెడ్డి, క్యాసారం ముత్యంరెడ్డి, దుంబాల రాంరెడ్డి, నంద నర్సయ్యలు వీరోచిత పోరాటం సాగించారు. గ్రామస్తులను చైతన్యపరిచి రజాకార్ల ఆగడాలను అడ్డుకునే యత్నం చేశారు. ఇది తట్టుకోలేక నిజాం మూకలు కొండల్‌రెడ్డి, ముత్యంరెడ్డి గడ్డివాములో వేసి దహనం చేశారు. ఆ తరువాత దుంబాల రాంరెడ్డి, నంద నర్సయ్యలను చిత్రహింసలు పెట్టి చంపినట్లు అప్పటి వ్యక్తులు చెబుతున్నారు. నాయకత్వం వహించిన వ్యక్తులను ఒక్కొక్కరిని రజాకార్లు మట్టుబెట్టారు. అనంతరం హైదరాబాద్ సంస్థానంలో విలీనం జరిగిన తరువాత సైదాపురంలో అమరులైన రాపోలు కొండల్‌రెడ్డి, క్యాసారం ముత్యంరెడ్డి, దుంబాల రాంరెడ్డి, నంద నర్సయ్యల ఆత్మశాంతి చేకూరాలని గ్రామంలో జులూస్ తీసినట్లు గ్రామస్తులు తెలిపారు.

సమస్యలను అధిగమిస్తూ..

ప్రస్తుతం సైదాపురం ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఉంది. మాసాయిపేట ఎంపీటీసీ పరిధిలో కొనసాగుతుంది. గొంగిడి సునీత ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పెద్ద ఎత్తున సీసీ రోడ్లు, డ్రెయినేజీలతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయం, రైతువేదిక నిర్మించారు. గ్రామ పంచాయతీకి గతంలో సర్పంచ్‌గా పని చేసిన బీర్ల అయిలయ్య ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉండడతో మరింత అభివృద్ధి జరుగుతోంది. ఇక్కడున్న వీరభద్ర స్వామి ఆలయం ప్రసిద్ధిగాంచింది. గ్రామం వైటీడీఏ పరిధిలో ఉండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది.



సైదాపురంలో అమరుల స్థూపం



సైదాపురం గ్రామ పంచాయతీ

క్లుప్తంగా

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 22, 23 తేదీల్లో కొత్తగూడెంలో జరుగనున్న ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. సోమవారం రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్‌లను పట్టణ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపగాని రాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గనబోయిన వెంకటేష్ (రాజా) సామల భాస్కర్ నాయకులు తారాల ఉపేందర్, నర్సింహ, గుర్రాల శ్రీను, రామకృష్ణ, భూపాల్ రెడ్డి, తుమ్మల పాండు, వెంకటేష్, శ్రీకాంత్, సాయి, స్వామి, సత్యనారాయణ, శ్రీశైలం, ప్రవీణ్ పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేత



నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా కరెంటోత్ శ్రీనివాస్‌ను నియమిస్తూ సోమవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మందుగుల బాలకృష్ణ, జనరల్ సెక్రటరీలుగా గుత్త ప్రేంచందర్‌రెడ్డి, భిక్షపతినాయక్, ముద్దంగుల నర్సింహ, ఏపూరి సతీష్, నో ముల మాధవరెడ్డిలకు నియామక పత్రం అందజేశారు.

వెంకటరమణ శర్మకు నివాళి

మోత్కూరు : మండల కేంద్రానికి చెందిన పురోహితుడు పారునంది వెంకటరమణ శర్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మృతుడు వెంకటరమణ శర్మకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వెంకటరమణ శర్మ మృతదేహాన్ని పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, విద్యాసాగర్, ఎం.నరహరి శాస్త్రి, యాకూబ్ రెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, అన్నెపు పద్మ, అంజయ్య, జంగ శ్రీను, బయ్యని రాజు, కొప్పుల కరుణాకర్‌రెడ్డి, బొల్లు యాదగిరి, అన్నెపు వెంకట్, యానాల దామోదర్‌రెడ్డి, సోమిరెడ్డి ఉన్నారు.

వట్టిపల్లి మల్లయ్యకు..

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వట్టిపల్లి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం ఆయన మృతదేహంపై కాంగ్రెస్ నాయకులు పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఊట్ల భిక్షం, బండారు వెంకటేశం, సంపత్‌రాజిరెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, యాదగిరి,సత్యనారాయణ, నర్సింహ చారి, అశోక్, పాపయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన పుర్మ శ్రీనివాస్ అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు వాకిటి అనంతరెడ్డి రూ.5 వేలు, కోడితాల కర్నాకర్ రూ. 3 వేల ఆర్థికసాయం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని మొగిలిపాకకు చెందిన సయ్యద్ సైదులును బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ముద్దసాని కిరణ్ రెడ్డి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో బుర్ర నర్సింహ, ముత్యాలు, అంజయ్య, పరమేష్, ఎట్టయ్య,బిక్షపతి, రమేష్, విష్ణు చారి, ఖాసీం, మచ్చేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు

గుండాల : మండల కేంద్రంలో మిలాన్ ఉన్ నబీ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఎండీ.షాబోద్దీన్, షర్ఫోద్దీన్, అన్వర్, బురాన్, యాకు, అబ్బాస్, ఇర్ఫాన్, సఫాన్, ఖలీల్, ఫజల్, ఉస్మాన్ పాల్గొన్నారు.

వెళ్లిరావయ్యా.. బొజ్జ గణపయ్యా..

తొమ్మిదిరోజుల పాటు విశేష పూజలందుకున్న పార్వతీపుత్రుడు గంగమ్మ ఒడికి చేరాడు. సోమవారం జిల్లా వ్యాప్తంగా గణనాథుడి శోభాయాత్ర కనులపండువగా సాగింది. చిన్నారులు, యువతీయువకులు, పెద్దలు, మహిళలు ఏకదంతుడి ఊరేగింపులో పాల్గొన్నారు. డప్పుచప్పుళ్లు.. నృత్యాలు..ఆటపాటలు..భక్తిగీతాలతో పట్టణాలు, పల్లెలు మార్మోగాయి.



గంగమ్మ ఒడికి చేరుతున్న గణనాథుడు



అడ్డగూడూరు : లక్ష్మీదేవికాల్వలో గణనాథుడి శోభాయాత్రలో కోలాటం వేస్తున్న మహిళలు



భువనగిరి : గణనాథుడి శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



భువనగిరి : దోలు వాయిస్తున్న యువతి



భువనగిరి : గణపతి శోభాయాత్రలో పులిహోర పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు



రామన్నపేట : తోపుడుబండిపై గణనాథుడి ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు



రామన్నపేట : ట్రాక్టర్లలో గణపయ్యలను ఊరేగిస్తున్న నిర్వాహకులు



మోత్కూరు : గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



యాదగిరిగుట్ట : నగర సంకీర్తనతో వినాయకుడి శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



వలిగొండలో..



యాదగిరిగుట్ట : చాకలి గిద్దె వద్ద..



భువనగిరి రూరల్ : గణనాథుడిని తీసుకొస్తున్న సహృదయ అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకులు



ఆత్మకూరు(ఎం): శాంతి నగర్‌లో కుంకుమార్చన చేస్తున్న మహిళలు



భూదాన్‌పోచంపల్లి : పూజలు నిర్వహిస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి



భువనగిరి : నృత్యాలు చేస్తున్న కళాకారులు



భువనగిరి : గణనాథుడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



రాజాపేట : దూదివెంకటాపురంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి : గణనాథుడి శోభాయాత్రలో పాల్గొన్న యువతులు



భువనగిరి : వివిధ వేషధారణల్లో కళాకారులు

గణేశ్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



బీబీనగర్ పెద్ద చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లు పరిశీలిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

భువనగిరి క్రైం : పట్టణంలో గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను సోమవారం రాచకొండ సీపీ సుధీర్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పకడ్బందీగా బందోబస్తు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో భువనగిరి జోన్ డీసీపీ రాజేశ్ చంద్ర, ఏసీపీ రవి కిరణ్ రెడ్డి, సీఐలు సురేష్ కుమార్, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన గల పెద్ద చెరువు వద్ద గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను సోమవారం రాచకొండ సీపీ సుధీర్ బాబు పరిశీలించారు. నిమజ్జనం ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట డీసీపీ రాజేష్‌చంద్ర, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ రవికిరణ్‌రెడ్డి, సీఐ ప్రభకార్, ఎస్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

ఆలేరురూరల్ : తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ వక్రీకరిస్తుందని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. సోమవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన డీవైఎఫ్ఐ పట్టణ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాయుధ గొప్ప పోరాట చరిత్రను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వక్రీకరించి యువతను తప్పుదోవ పట్టించే కుట్రలు చేస్తుందని విమర్శించారు. నైజాం సర్కారుకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యునిస్టులేనన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఇక్బాల్, చెన్న రాజేష్, భోనగిరి గణేష్, వడ్డెమాన్ విప్లవ్ కుమార్, నవీన్, సందీప్, రాజు, అఖిల్, ప్రసాద్, ప్రశాంత్, నాగరాజు, శివకుమార్, బాబా, వినయ్ పాల్గొన్నారు.

సర్వీస్‌రోడ్డు వెంట వరద కాలువ నిర్మించాలి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ఊర చెరువు అలుగు ప్రాంతం నుంచి సర్వీస్‌రోడ్డు వెంట వరద కాలువ నిర్మించాలని మున్సిపల్ కౌన్సిలర్ తాడూరి శిరీషపరమేష్ డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో విజయవాడ మార్గంలో సర్వీస్‌రోడ్డు వెంట నిర్మిస్తున్న డ్రెయినేజీ కాలువ పనులను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో వరదలు వచ్చిన సమయంలో నెలకొన్న పరిస్థితులు తెలిసి కూడా ముందు జాగ్రత్త లేకుండా డ్రెయినేజీ కాలువను నిర్మించడం సరికాదన్నారు. చెరువు అలుగునీటితోపాటు, వరద నీరు సునాయసంగా వెళ్లేలా కాలువ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నిర్మిస్తున్న కాలువ ఏమాత్రం సరిపోదన్నారు. తక్షణమే ఆ నిర్మాణ పనులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకుంటే ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

చేనేత సంఘం అధ్యక్షుడిగా పాండు

- 490 ఓట్ల మెజార్టీతో విజయం
- ఉత్కంఠగా సాగిన పోచంపల్లి చేనేత కార్మిక సంఘం ఓట్ల లెక్కింపు


భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠభరితంగా సాగింది. భూదాన్‌పోచంపల్లిలోని చేనేత డైహౌజ్‌లో సోమవారం ఉదయం 9నుంచి రాత్రి 11.30 గంటల వరకు కౌంటింగ్ కొనసాగింది. అధ్యక్ష స్థానంతో పాటు 8 జనరల్ డైరెక్టర్లు, రెండు మహిళా డైరెక్టర్ల స్థానాలకు ఎన్నికలు జరిగాయి. కాగా ఈ ఎన్నికల్లో మొత్తం 2060 ఓట్లు పోలయ్యాయి. ఐదు రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. లెక్కింపు అనంతరం ఎన్నికల అధికారులు సీత శ్రీరాములు, అంకం మురళి ఫలితాలను వెల్లడించి విజేతలకు నియామకపత్రాలు అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేశారు.

విజేతలు వీరే..

అధ్యక్ష స్థానానికి ఐదుగురు పోటీపడగా, ప్రధానంగా అంకం పాండు, సీత కృష్ణ మధ్య ప్రధాన పోటీ నెలకొంది. హోరాహోరీ జరిగిన పోరులో అధ్యక్షునిగా అంకం పాండు ఓట్ల మెజారిటీతో సమీప అభ్యర్థి సీత కృష్ణపై 490 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అంకం పాండుకు మొత్తం 1151 ఓట్లు రాగా, సీసీ కృష్ణకు 661 ఓట్లు పోలయ్యాయి. డైరెక్టర్లు గుండు రాజేశ్వరీ(949), గుర్రం హేమలత (889), పొట్టబత్తిని వేణు (905), బిట్ల గణేశ్ (759), భారత భూషణ్ (747), కటకం శ్యామ్‌సుందర్ (733), రుద్ర సూర్యప్రకాశ్ (719), గుండేటి శివరాజు (717), కూరపాటి భాస్కర్ (696), బొమ్మ హరిశంకర్ (656) గెలుపొందారు.



ఓట్ల లెక్కింపు చేస్తున్న అధికారులు



అంకం పాండు

సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

మోత్కూరు : తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని ముశిపట్ల గ్రామంలోని నేర్లకంటి నర్సయ్య, మెరుగు గండయ్య, ఎర్రసపెల్లి పిచ్చయ్యల స్థూపాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, అమర వీరుల కుటుంబాల సభ్యులు, గీత పనివారల సంఘం అధ్యక్షుడు చాపల అంజయ్య, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు బుషిపాక నర్సింహ, పుల్కరం మల్లేష్, మెరుగు యాదగిరి, తాడూరు లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. ఆరూర్, నరసాపురం, దుప్పెల్లి, గోపరాజుపల్లి, చిత్తాపురం గ్రామాల్లో సాయుధపోరాట యోధుల స్థూపాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోడ సుదర్శన్, పోలేపాక యాదయ్య, ఎలగందుల అంజయ్య, సలిగంజి వీర స్వామి, ఎల్లంకి మహేష్, సత్యనారాయణ, అంబటి అంజయ్య, మల్లేశం, కట్ల యాదగిరి, యాదయ్య, మత్స్యగిరి పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న సీపీఐ నాయకులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ సాయిధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బొమ్మగాని ధర్మభిక్షం, గుర్రం యాదగిరిరెడ్డి, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సీపీఐ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేషం, జిల్లా కౌన్సిల్ సభ్యులు జెల్డి రాములు, సోలిపురం లింగారెడ్డి, బత్తిని నరేష్, యాస బుచ్చిరెడ్డి, కూరెల్ల మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని పలువురు సీపీఐ నాయకులు అన్నారు. మండలంలోని రాచకొండగుట్టలో సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. జనగాంలో మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహం నుంచి రాచకొండ గుట్టల్లో దేవునిగుండ్ల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. సాయుధ పోరాటయోధుడు సీతారాంరెడ్డి, రాంచంద్రారెడ్డిలను హత్య చేసి, రాజ్‌బహదూర్ గౌర్‌ను అరెస్ట్ చేసిన ప్రాంతంలో ఎర్రజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నర్సింహ, మంచాల జంగయ్య, సైదులు, స్వామి, బైకని రాజు, శనిగల జంగయ్య, మోత్యా, లక్ష్మయ్య, రమేష్, యాదయ్య పాల్గొన్నారు.

గుండాల : తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను సోమవారం మండలంలోని సుద్దాల గ్రామంలో నిర్వహించారు. సుద్దాల హన్మంతు స్థూపం వద్ద జెండా ఆవిష్కరించి సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు కుసుమని హరిశ్చంద్ర, పార్టీ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, బద్దుల శ్రీనివాస్, పడకంటి సత్యనారాయణ, స్వామి, చెక్క వెంకటేష్, వెంకటయ్య, యూసూఫ్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.